# కొత్త పెళ్లాం

**పురాణం సుబ్రహ్మణ్యశర్మ**

'రామ్మూర్తి పెళ్ళానికి చీర కడ్తున్నాడు' అని పెళ్ళి పందిట్లో అమ్మలక్కలు ఒకళ్ళమీదొకళ్ళు విరగబడి నవ్వుకుంటూ చెప్పుకున్నారు.

"పెళ్ళి కూతురి తండ్రి గదిలోంచి వూడిపడ్డే"మని వారే ఆశ్చరం వెళ్ళబోశారు.

"ఆ చీర మొన్న పెట్లోంచి తీసి చూపిస్తే కూతురుకోసం తెచ్చాడనుకున్నామా – యిప్పుడు తగుదునమ్మా అని పెళ్లానికి కట్టిపెడుతున్నాడు. రామ! రామ!" అని ఓ ఇల్లాలు బుగ్గలు నొక్కుకుంది.

"అంతేమరి కొత్త పెళ్లాం వచ్చాక–"

"చాల్లెద్దూ– నేర్చుకుపోయారు. ఇంత మరీయిదా – తల్లిలేని పిల్లకు ఓ ముద్దూ ముచ్చటా తీర్చడం పోయి – పెళ్లానికి చీరకడ్తూ కూర్చున్నాడూ ?"

"నలుగురూ నవ్వుతారనీ – మొహం బోర్లేసి యీడుస్తారనీ వుండద్దూ ? ఎంత చెడ్డా – యింతచేటు దుర్మార్గమా – లోకానికైనా జడవొద్దూ. లోకంమాట అటుంచు – మనసెలా ఒప్పిందీ అంట–"

"పాత పెళ్లాంపోయి కొత్త పెళ్ళాం వచ్చాక మనసా మొద్దులా – మగాళ్ళంతే! చూస్తున్నాంకదా కళ్లెదట – తండ్రి లేకపోయినా తల్లుండాలన్నారందుకే. కడుపుకట్టుకునైనా పెంచుకొంటుంది పిల్లల్ని."

"కూతురి పెళ్ళిలో పొందికగా గదిలో చేరి తలుపులు బిడాయించుకుని కొత్త పెళ్ళాంతో కులుకుతూ కబుర్లు చెప్పుకుంటూ, ఎవరో ఎవరి పెళ్లో అన్నట్లున్నాడంటె అదంతా యీ పెద్దావిడ యిచ్చిన అలుసు."

పెద్దావిడఅన్న టైటిల్ గల సీతమ్మగారొచ్చి అక్కడ మూగిన ఆడమూకను "ఆ గది దగ్గర మీరంతా ఎందుకర్రా అవతలికిపోక –" అని నవ్వుతూ చాలా మర్యాదగా చెప్పి "కమలకు పూలజడ వేస్తున్నాను. కాస్త సాయం రండర్రా" అని ఆ గాంగుని హాల్లోకి తరలించింది.

మూతీ ముక్కూ విరుచుకుంటూ, కళ్ళతో సంజ్ఞలు చేసుకుంటూ, పెదిమలు విరుస్తూ ఆడాళ్ళు పవిటలు దులుపుకుంటూ ఒదుగుతూ వయ్యారాలుపోతూ హాల్లో తిష్ఠవేశారు.

కమల తల వొంచుకు కూర్చుంది. జడమీద పట్టావేసి దానికి చెమికీలు వేసి సీతమ్మగారు చిత్రవిచిత్రంగా మల్లెపూలజడ చాలా సంతనగా కుడ్తోంది.

"దీనికేం కుడ్తావుకాని పిన్నీ ఆ గదిలో కొత్త పెళ్ళానికి వేద్దూ పూలజడ – రామ్మూర్తి అన్నయ్య సంతోషిస్తాడు" అని ఓ నోరున్న ఆడబడుచు మాట జారింది. అంతా గొల్లుమని నవ్వారు.

కమల యింకా తల వొంచుకుంది.

"ఈ రెండుపేటల చంద్రహారమేనా – తల్లి ఒడ్డాణం తెచ్చాడేమో ... పిల్లకి పెట్టుమని చెప్పొదిరా –" అని మరొకావిడ గుర్తుచేసింది.

"నయం! ఈ చంద్రహారమైనా ఒదిన మెళ్లోంచితీసి కన్యాదానమప్పుడు వేస్తూంటే చూస్తూ గుడ్లప్పగించి కూర్చున్నాడు. వడ్డాణం పెళ్లాం నడుముకి బిగించి కట్టేడు. నువ్ చూళ్లేదు–"

"ఇది నవబు కాదమ్మోయ్! నీమెళ్లో నగ పిల్లకు పెట్టావ్, అది నీమంచి కాదనం! తల్లి వడ్డాణం పిల్లకు రావాలి. అది నవబు– పెళ్లాంపెట్టుకు కులికితే చూస్తూ వూరుకుంటే అన్నీ యిలాగే చేస్తాడు."

"మీరిల్లా కంగారు పెట్టేస్తే సూది వీపుకు గుచ్చుకొంటుంది." అని సీతమ్మగారు మాట మార్చబోయింది.

"నీ చేతిలో సూది పిల్ల వీపుకు గుచ్చుకొంటుందా ? తల్లిపోయిన పిల్లల్ని తెచ్చి పెంచి పెళ్లి చేస్తున్నావు. నీ చేతిలో సూది పిల్లకు గుచ్చుకొంటుందంటే మేం నమ్ముతామా ? వేళాకోళం కాదు.. నువ్వూరుకుంటే లాభంలేదు. పెట్లోంచి వడ్డాణం తీయమను యీ పూటైనా –"

ఇంతలో ఆ మూలగది తలుపు తెర్చుకుంది. లక్ష్మినరుసు బణారసు పట్టుచీర కట్టుకుని నడుముకు వడ్డాణం బిగించి గజలక్ష్మిలా వచ్చి–

"అక్కయ్యా – నాకూ పూలజడ వెయ్యవూ" అని గారంగా అడిగింది.

అలాగేనమ్మా! కమలకు అయిపోవచ్చింది. నీకూ వేస్తాను. కూర్చోతల్లీ–" అని సీతమ్మగారు పూల సరంజామాను పక్కకు నెట్టి చోటు చేశారు.

ఆడవాళ్ళకు నోటమాట రాలేదు. ముందు తెల్లబోయినా తరువాత ముసిముసి నవ్వులు నవ్వుకున్నారు.

"అక్కయ్య కాదమ్మా నీ కావిడ పెద్ద ఒదిన అవుతుంది." ఎవరో వరస కరక్టు చేశారు.

లక్ష్మినరుసు తడుముకోకుండా –

"ఆయన అక్కయ్యా అని పిలిస్తే నేనూ అక్కయ్యా అని పిలుస్తాను.

అడాళ్లు గొల్లుమని నవ్వారు.

"ఎలా పిలిచినా తప్పులేదమ్మా" అని సీతమ్మగారు సర్దింది. కాని అక్కడ చేరిన ఆడమూక లక్ష్మినరుసు చీర వుచ్చుకు గుంజి పరీక్ష చెయ్యడం మొదలెట్టారు. మొగుడు జాగ్రత్తగా పిన్నుల్ని పెట్టి కట్టిన చీర ఎక్కడ వొదులయి బుట్టలా తయారవుతుందోనని లక్షింనరుసు భయపడి ముడుచుకు కూర్చుంది. సీతమ్మ కళ్ళతో సంజ్ఞలు చేస్తున్నా గమనించకుండా ఒక పెంకిఘటం–

"బాగానే కట్టాడే చీర" అని రిమార్కు చేసింది.

లక్షిం నరుసు చాలా కంగారు పడిపోయింది.

"వాళ్ళలాగే వేళాకోళం చేస్తారు." అని పెద్ద ఒదిన భయపడొద్దని హామీ యిచ్చింది.

"ఈ ఒడ్డాణంనువ్వే పెట్టుకున్నావ్! ఏ

మాటుకు పెళ్ళవుతుంటే—' అని మరొక శ్రీమతి సూటిగా అడిగింది.

'ఇచ్చేస్తాను. కమల పెట్టుకుంటే బాగుంటుందా ?' అని లక్ష్మీనరుసు లేచి నిలబడి ఒడ్డాణం తీయబోయింది కాని ఒడ్డాణానికి కట్టుకున్న చీరకి టాకాలు వేసి కుట్టినందున అది పైకిరాలేదు.

'వద్దమ్మా! వుంచుకో—' అంది సీతమ్మ

'నాకొద్దు పిన్నీ' అని కమల అభిమాన పడి తల అడ్డంగా వూయించింది. లక్ష్మీ నరుసు మళ్లీ చతికిల బడింది.

రామాయణంలో అదేదో వేటలాగ 'బీరువాతాళాలు చిన్నక్కయ్యా' అంటూ వచ్చాడు శర్మ.

పెళ్ళికొడుకు వచ్చినందుకు అంతా సంతోషించారు.

'కమలనడుగు' అంది ఓ చుట్టం.

'ఇచ్చెయ్యవే తాళాలు బావకి—'అంది సీతమ్మగారు. తాళాలు కమల మెళ్లో వున్నాయి. ఆ బీరువాలో కమల బొమ్మలూ,లేసులూ,సూదులూ రుమాళ్లూ అట్టపెట్టెలూ రిబ్బన్లూ, రంగులగుడ్డలూ యింకా ఎన్నో వున్నాయి. తాళాలిస్తే అవన్నీ కెలికిపాడు చేస్తాడేమోనని కమలకు భయం.

బీరువా తాళం చెవులు ఎవరివద్ద వుండాలీ అన్న విషయమై పెళ్ళికిముందు ఇద్దరూ చాలా పెద్ద దెబ్బలాట వేసుకున్నారు. అంచాత వాళ్ళు మాట్లాడుకోడం మానేశారు. ఈలోగా పెద్దవాళ్ళు పెళ్ళి జరిపించేస్తున్నారు. పెళ్ళి జరుగుతోంది కాని వాళ్ళు మాట్లాడుకోవడం లేదు. ఆ సంగతి సీతమ్మగారికి తెలుసు. కమల వీపుమీద నెమ్మదిగా తట్టి—

'ఇచ్చేయమ్మా తాళాలు. అంతా నవ్వుతారు.' అని బ్రతిమాలు తున్నట్లు అడిగింది.

'ఇంకేం కమల రేపు మొగుడ్నికూడా బీరువాలో పెట్టి తాళంవేసి మెళ్లో కట్టుకుంటుంది.' అని ఎవరో అన్నారు.

శర్మకు ముళ్ళమీద వున్నట్లుగావుంది.

'జడ బావుందా శర్మా !' అని ఒక ముత్తయిదువ పలకరించింది.

'అహా! దాని వీపువేసి కుట్టండి.' అన్నాడు కోపంగా. కమల తాళంచెవులు మెడలోంచి తీసి కాళ్ళదగ్గర పడేలా విసిసింది.

'అంత పొగరుకూడదే పిల్లా' అంది ఆవిడ.

'ఇంత దెబ్బలాడుకుంటున్నారు. వీళ్ళు ఈ ధ్యాహ్నం బంతులేం ఆడతారూ ?' అని సంశయం వెళ్ళబెట్టింది బంతులాటకోసం కాచుకు కూర్చున్న ఒకమేల్బంతి.



శర్మ తాళాలు తీసుకుని నెమ్మదిగా వెళ్లిపోయాడు.

'ఇహ వీళ్ళనునమ్ముకుంటే లాభంలేదోదినా—వేగం కమలకు జడ పూర్తిచేసిలక్ష్మీనరుసుకుప్రారంభించు. రామ్మూర్తన్నయ్యా లక్ష్మీనరుసూ బంతులాటకు కూర్చుంటారు! అని వేళాకోళమాడింది, ఆడతగ్గ మహిళ. కమలకూడా ఫక్కున నవ్వింది.

'మీరూ—మీ మోటు సరసాలూనూ, అనువింటే బాగుండదు.' అంది నవ్వాపుకుంటూ సీతమ్మగారు.

ఇంతలో లక్ష్మీనరుసుకి లోపల్నుండి పిలుపువచ్చింది.

'వెళ్ళమ్మా! అంతఃపురంలోకి—' అన్నారు కూర్చున్నవాళ్ళు.

'నేను వెళ్ళను. పెద్ద వొదినచేత పూలజడవేయించుకుంటాను...' అంది చిన్న పిల్లలా పట్టుబడుతూ లక్ష్మీనరుసు.

ఆడాళ్ళు తెల్లపోయారు.

'రా అమ్మా రా !' అని సీతమ్మగారు సూదారం చేత్తోపుచ్చుకుని కమలను పక్కనుపెట్టి రామ్మూర్తి కొత్తపెళ్ళాన్ని తనముందు కూర్చోబెట్టుకుంది.

'వెళ్ళి సబ్బెట్టి మొగం కడుక్కురావే' అంది సీతమ్మ, కమల తలకాయ వంచుకుని నెమ్మదిగా నడిచివెళ్ళింది. కిటికీ దగ్గర నిలబడి పళ్లు పిండుకుంటున్నది తన తండ్రి రామ్మూర్తేనని కమలకు తెలుసు. కమల యింకా భూమిలోకి తలకాయ వంచుకుని పంపుదగ్గర కెళ్ళింది.

శర్మ బీరువా తాళంచెవులు తెచ్చి పంపు దగ్గర మొహానికి సబ్బు రాసుకుంటున్న కమలకు యివ్వబోయాడు.

'ఇలా పెట్టుబావా' అంది సబ్బు నురగతో నిండిన మొహంలోంచి చూడటానికి ప్రయత్నంచేస్తూ. తాళం చెవుల గుత్తి పళ్ళెంలోకి విసిరేసి వెళ్ళిపోయాడు దర్జాగా.

* * *

పెరట్లో పందిరికింద పెద్ద గోలగా వుంది.పిల్లలూ పెద్దలూ అంతా ఒకళ్ళమీదొకళ్ళు పడి విరగబడి నవ్వుకుంటున్నారు.

లక్ష్మీనరుసు వాత్స్యాయన బ్లౌజరుకోటు తొడుక్కుంది. కళ్ళజోడు పెట్టుకుంది. కాళ్ళకు చెప్పులువేసుకొంది. చంకలో గొడుగు ఒకచేతిలో రయిల్వే టైంటేబిలు పట్టుకుంది.

వచ్చీరాని ఇంగ్లీషుముక్కలు పీస్ పాస్ మంటూ పేల్తున్నది. అది తాసిల్దార్ వేషంటూ— వాత్స్యాయన్ను ఇమిటేట్ చేసి అందర్నీ నవ్విస్తున్నది.

రామ్మూర్తి పాప్లినుషర్టూ ఫిన్లేగాస్కో పంచా కట్టుకుని జరీకండువా మెళ్ళో వేసుకుని గదిలో పచార్లుచేస్తున్నాడు పళ్ళు పిండుకుంటూ—

తాసిల్దారు లిస్టులో అతనిపేరుంది. అంచాత అతనికి కొంచెం గడుసుతనముంది. వెళ్ళి రెక్కపుచ్చుకు లాక్కొచ్చి గదిలో పెట్టి రెండు చితకతన్తే లక్ష్మీనరుసు ఆట కడుతుంది. కాని దాని చేతిలో గొడుగుంది. అవతల పెద్దావిడ వుంది. ఆవిడ వూరుకోదు. ఓ మాటు దానిమీద చేయిచేసుకుంటే అది కండ వూడివచ్చేలా కరిచింది. మనిషికాటుకు మందు లేదు. 'నీ మొగుడేవంటాడే లక్ష్మీనరుసూ—' అని ఆడాళ్ళు కదిలిస్తే చెప్పకూడనివన్నీ చెప్పేస్తుంది తిక్క మనిషి. కదలనివ్వకుండా ఎదురుగా కూర్చుని బ్రతిమాలి బుజ్జగించి ఆకబుర్లూ యీ కబుర్లూ చెప్పి దోవకి తెచ్చుకోవాలని చాలా ప్రయత్నం చేశాడు అది నిద్రపోతున్నప్పుడు జగన్మోహిని అపరావతారంలా వుంటుంది. లేస్తే మనిషికాదు. గదిలోవుంచి కట్టుడిచేస్తే పారిపోతుంది. ఒకసారి బైటపడితే తుపాకిదెబ్బకికూడా దొరకదు. మొగుడికి దొరక్కుండా పెద్దవాళ్ళమధ్యను వెళ్ళి కూర్చుని వెర్రిమొర్రి



కబుర్లుచెప్పి వాళ్ళను నవ్విస్తూవుంటుంది. ఎవరేనా పాడమంటె దీర్ఘాలుతీస్తూ పిచ్చి పాటలు పాడుతుంది. చిన్నపిల్లలా అది కావాలి యిదికావాలి అని మంకుపట్టు పడుతుంది.

"సీతమ్మగారే అలుసిచ్చి పాడు చేసింది రామ్మూర్తిని" అని గిట్టనివాళ్ళు అనుకుంటారు కాని రామ్మూర్తి ఎంత అదృష్టవంతుడో పెద్దావిడకు బాగా తెలును. లక్ష్మీనరుసు కాపురానికొచ్చాక రామ్మూర్తికి తండ్రితో మాటలు పోయాయి.

రామ్మూర్తి తండ్రి కామయ్యగారు ఘటికుడు. చంకలో చెంబూ పైమీది తుండూ గావంచాతో అరుగుమీద కూర్చుని వీధిబడిపెట్టి - లెక్కలూ గొక్కలూ సరిచూసి, వడ్డీవ్యాపారంచేసి - అరవైవేల రూపాయలు ఖరీదుచేసే పల్లపుపొలాల్ని కొబ్బరితోటల్ని సంపాదించాడు. కొడుకులందరికీ బి. ఏ. లు ఎల్టీలదాకా చెప్పించాడు. అంతా ప్రయోజకులయారు. కోడలు-రామ్మూర్తిపెళ్ళాం చచ్చిపోతే అర్ధాంతరంగా, మనవణ్ణీ మనవరాల్నీ మేనమావలకు అంటగట్టి ఒక బెడద కొడుక్కి వదిలించాడు. చిన్న మావిడితోటా, మూడెకరాల పల్లపు మాగాణీ భూమితో బంగారంలాంటి పిల్లను తెచ్చి కట్టపెట్టడానికి తండ్రి సిద్ధంగావుంటే - తండ్రిమీద అలిగి తిట్టి కోపగించుకుని చచ్చిపోయిన పెళ్ళాం

వృట్టింటికొచ్చి "నా పిల్లల్ని తీసుకెళ్ళి పెంచుకుంటాను. నేను వాళ్ళనొదిలి వుండలేను అక్కయ్యా" అని పెద్దావిడ దగ్గర రాగాలుపెట్టాడు. పెళ్ళాం పోయే నాటికి కమలకు ఎనిమిదేళ్ళు – శేషుకి రెండేళ్ళ—

'చూడు నాయనా రామ్మూర్తీ! వుల్లమ్మ తన దారి తను చూసుకుంది. దాని పిల్లలకొచ్చిన లోటేమీలేదు. ధర్మరాజు లాటి మేనమామలున్నారు. నువ్వు పూరికే మనసు పాడు చేసుకోక పిల్లల పూచీ మామీద వదిలెయ్! అని పెద్దావిడ నచ్చచెప్పింది.

కోడలు చచ్చిపోయినా, కొబ్బరి తోటా భూమీ కలిసొచ్చే అవకాశాన్ని కొడుకు చెడకొడుతున్నాడని ముసలాయన పళ్ళు పిండుకున్నాడు.

లక్షింనరసు గౌలకాయని అకటి చెట్టులా ఎదిగికూర్చుంది. చారడేసి కళ్ళు, పచ్చని ఛాయా పిల్లకోవా బిళ్ళలా వుంది. అంత పొట్టీకాదు, అంత లావూకాదు, అంత సన్నమూ కాదు. ఓ మాటు చూస్తే రామ్మూర్తి వదిలిపెట్టడు. కాని యీ భద్రాజమానం వెళ్ళి చచ్చిపోయిన పెళ్ళాం అత్తారింట్లో దాక్కుని తిరగబడి తండ్రినే నానామాటలూ అంటున్నాడు. కావయ్యగారు కార్యవాది. పెద్దావిడ చేతులుచ్చుకుని రామ్మూర్తిని యీ పెళ్ళికి వప్పించమని ప్రాధేయపడ్డాడు

'దుఃఖం మాకు జీవితాంతం వుంటుంది. దాన్నెవడూ తప్పించలేడు. నువ్ మొగాడివి. రాజాలాటి బ్రతుకు ముందుంది నీకు. నిన్నిక్కడ అట్టేపెట్టుకుని నీకు పెళ్ళికానివ్వకుండా చేస్తున్నామని మాకు అప్రతిష్ట. నాయనా నువ్వు మీ నాన్న చెప్పిన మాట విను! అని రామ్మూర్తిని బుజ్జగించి పంపించేసరికి తాతలు దిగొచ్చారు.

ఇప్పుడు కమల పెద్దావిడను "పెద్దింటి అత్తయ్యా అని పిలుస్తుంది. శేషు అమ్మా అనే పిలుస్తాడు. కమల బొద్దుగా ఏపుగా పెరిగింది. శేషు దొరబాబులా నిక్కర్లో సిల్క్ చొక్కా దోపి పందిట్లో హడావిడిగా పెద్దాళ్ళకి కాళ్ళకూ కాళ్ళకూ డ్డంపడుతూ అరిటిపళ్ళూ లడ్డూ తింటూ రిగేస్తున్నాడు.

వీధి వరండాలో తివాసీ మీద ార్చునిశర్మ గ్రామ్‌ఫోన్ పెడుతున్నాడు ళ్ళికొడుకు చుట్టూ పిల్లలంతా చేరారు.

పన్నీరు పైకిచిమ్మితే, కన్నీరు క్రిందకు మ్ముతుంది. తండ్రిలేని పిల్లాడికి తల్లి ని పిల్లనిచ్చి ఆడపెళ్ళివారూ, మగపెళ్ళి ారూ తామే అయి పెళ్ళి జరిపిస్తున్న ందర్భం అది.

"కమలను చేసుకుంటావా" అని అడితే "గ్రామఫోను కొనిస్తే పెళ్ళి చేసుంటా" నన్నాడు శర్మ. కమలనడిగితే–

"అత్తయ్య చేసుకోమంటే చేసుకుంటా" ంది. అంతాగొల్లుమని నవ్వారు.

పోనీ సరదా పడుతున్నాడని సీతమ్మ ారో గ్రాంఫోన్ కొనిచ్చింది. కమల సికెళ్ళి దానిని బీరువాలోపెట్టి తాళం వులు తనమెళ్ళో కట్టుకుంది. రేపు ళ్ళికూతుర్ని పెళ్ళికొడుకుని చేస్తానగా కమలా శర్మా తాళం చెవుల ోసం చడామడా తిట్టుకుని దెబ్బలాడు ని మాట్లాడుకోవడం మానేశారు.

సీతమ్మగారు బెంగపెట్టుకుంది. వీళ్ళ బ్బలాటలగురించి ఆవిడకేమీ విచారం దు. ముహూర్తం నిశ్చయించాక ఉత్తాలు రాసి, టిల్లిగ్రాములు కొట్టినా – ామ్మూర్తినుంచి జవాబు లేదు. అతను క్కణ్ణుంచి వూడి పడడు. ఇదివరకు క ముహూర్తం తప్పించాడు. మొదటి ుహూర్తానికే దిగడ్డ చుట్టాలు పెళ్ళియేవరకూ కదిలేట్టు లేరు. తోడికోడకు నెలలు నిండాయి. వాళ్ళు నీళాస్తే వుటుక్కున – పెళ్ళిమాట ఎత్తేంకు వీలుండదు. కమలనుచూస్తేసీతమ్మారికి బెంగ పట్టుకుంది. ముద్దబంతి ావులా వుంది. ఆ మూడుముళ్ళూ యిస్తే పిల్లా పిల్లాడు కళ్ళముందు ప ంటారు.

రామ్మూర్తి పిల్లాడ్ని తీసుకుపోతే, పసివెధవ ఆలనా పాలనా లేక అష్టాలు పడితే ఆవిడ భరించలేదు. ఆమె ంచితనంమీద ఎవరేనా దెబ్బతీస్తే అది ఆవిడకు ఘోరమైన అవమానం చేసినట్టు బాధపడుతుంది,

"తండ్రిలేని పిల్లల్నీ, తల్లిలేని పిల్లల్నీ ప్రోగుచేస్తావు. ఎందుకు నీకి లేనిపోని జంఝాటం–" అని ఎవరైనాఅంటే ఆవిడ కష్టపెట్టుకుంటుంది.

పిలలు రామ్మూర్తి దగ్గర కెళ్లరు. తండ్రి కోపిష్టి అని వాళ్లకు బెదురు. లక్షింనరుసు దగ్గర వాళ్లకు చనువు లేదు. సవతి తల్లి మీద అయిష్టం తండ్రి మీద అయిష్టంగా మారటం సహజమే! కాని వాళ్ళు అనుకున్నవి తలక్రిందులయాయి.

లక్షిం నరుసు సవతి తల్లి కానే కాదు. ఆవిడో బఫూన్... పిల్లలతో కలసి అల్లరి చేస్తుంది! పాటలు పాడుతుంది. లక్షింనరుసుకి మగాళ్ళంటే భయంలేదు. మగాళ్ళు పేకాడుతూంటే అక్కడకెళ్ళి వాళ్ల మధ్యలో కూర్చుంటుంది.

సీతమ్మగారు "తప్పమ్మా" అని వెళ్ళి చేయిపుచ్చుకుని లక్షిం నరుసును తీసుకొచ్చి తనదగ్గర కూర్చోపెట్టుకుంది.

లక్షింనరుసుని వెంటబెట్టుకుని పదిమందిలోకెళ్తే పరువుదక్కదు. చూడ్డానికి బంగారవు బొమ్మ–కాని పనికిమాలిన బంగారం!

దేవుడి గదిలో పూజా మంటపంలోని సింహాసనాన్ని రెండు చేతుల్తో పట్టుకొచ్చి "పెద్దొదినా నాకీ సింహాసనం ఇవ్వవూ" అని పేచీపెట్టింది. సీతమ్మగారు నిర్ఘాంత పోయింది.

"నన్ను తగలపెట్టేశావే–లక్షింనరుసు తల్లీ దేవుడ్ని ముట్టుకున్నావు. ఇప్పుడన్నీ కడుక్కోవాలి తోముకోవాలి, స్నానం చేయాలి." అని నూతిదగ్గరకెళ్లింది.

"పెద్దొదినా కోపం వచ్చిందా–"

"కోపంగాదే తల్లీ–నా ఖర్మ!"

రామ్మూర్తి ఈ మాట వినివచ్చి పెద్ద మొగాడిలా పెళ్ళాంమీద చేయి ెత్తాడు,

"నేను దేవుడ్ని ముట్టుకున్నాను. దేవుడు మైలపడ్డాట్ట ఇప్పుడు నేనూ దేవుడూ ఒకటి. నన్ను కొట్టకండి–" అని నూతిదగ్గరకు పరుగెత్తింది.

ఆ పూటల్లా స్నానాలు చేస్తూనే ష ది మొహంనిండా పసుపురాసుకుని నీ ౕ డుతూ కిటికీ దగ్గరకొచ్చి "రామ్మూ రి గారూ" అని కేకేసింది, రామ్మూర్తి క్షు పిండుకొంటున్నాడు.

"నేను ఏ చీరకట్టుకోనూ-"అని కి పూచల్ని పట్టుకుని అడుగుతోంది.

రామ్మూర్తి కిటికీలోంచి చీరా ర కా అందించక తప్పలేదు, దొడ్లో మ ర చెట్టు వెనక్కువెళ్లి ఆ ఇస్త్రీ చీరను ట్టు కుని బయటకొచ్చింది.

"చీరంతా బురద మరకలు చేసే వ్ పిన్ని" అంది కమల.

శేషుగాడు ఎక్కడ్నుంచో ఓ క ్క పిల్లని పట్టుకొచ్చి దాన్తో ఆడుతున్నా ను. లక్షింనరుసు దాన్ని వళ్లో పె కు కూర్చుని కాళ్లకు చెవులకీ మొహ నికి పసుపురాసి బొట్టెట్టింది. అది కు ్యా మొగ్రో మనకుండా పేరంటా లా రాయించుకుంటోంది.

రామ్మూర్తి తోలుపటకా పుచ్చు పని వీరభద్రుళ్ళా పందిట్లోకొచ్చి పెళ్ళాం ాద విరుచుకుపడ్డాడు. లక్షింనరుసు అ మ్మ నాయనో అంటూ అరుస్తూ శేషు డ్ని గట్టిగా కావలించుకుంది. పసుపు ను కున్న కుక్క బొంయ్‌మంటూ రామ ర్తి మీద తిరగబడి అరుస్తోంది. బెల్టుదె లు శేషుగాడికికూడా బాగా తగిల ఋ. శర్మ పరిగెట్టుకొచ్చి రామ్మూర్తి చేతు ల్లోంచి బెల్టులాక్కోపోయాడు. మల వచ్చి లక్షింనరుసుని లాగబోయింది

కమలకూ శర్మకూకూడా దె బ్బలు తగిలాయి. సీతమ్మగారు వచ్చే రికి రామ్మూర్తి పిచ్చి కుక్కలా ప ట్లో వీరవిహారం చేస్తున్నాడు.

పేకాట్లోవున్న మగాళ్లొచ్చి రా మ్మ ర్తిని చెరోరెక్కా పుచ్చుకు గ లోకి ఈడ్చుకెళ్లేవరకూ అతను ఉగ్రనరసింహావ తారంలో వున్నాడు.

సీతమ్మగారు శేషుగాడ్ని శర్మనూ కమలనూ వాటేసుకుని గోలుగోలున రాగాలెట్టింది.

లక్షింనరుసు బెల్టు దెబ్బలకు స్పృహ తప్పి చాపచుట్టలా పడిపోయింది.

"ఏం పనిచేశావ్ దుర్మార్గుడా— కూతుర్నీ అల్లుడ్నీ పెళ్ళి పందిట్లో కొట్టు కోవడానికి చేతులెలా వచ్చాయో..." అని వాపోయింది,

శేషుగాడు తైమని గెంతుతున్నాడు ఏడుస్తూ. కమల వీపు చుర్రుమంటోంది. శర్మకి జబ్బలమీద తాటు కాగిపోయింది కమల వెక్కి వెక్కి ఏడుస్తుంటే శర్మ బుజంమీద చెయ్యేసి నడిపించుకెళ్ళి వీపుమీద మోచేతులకూ, కాళ్ళకూ కొబ్బరినూనె రాస్తూ "ఏడవకే పిచ్చి మొద్దూ! మనకు పెళ్లిబహుమానాలే" అన్నాడు.

సీతమ్మగారు లక్షింనరుసుని శేషు గాడ్ని తీసుకుని హాల్లోకొచ్చి సపర్యలు ప్రారంభించింది. ఇంతలోఎక్కడ్నుంచో ఓ ఫోటోగ్రాఫరొచ్చాడు.

"ఏవండీ అంతా రడీయేనా గ్రూప్ ఫొటోకి ముందు పెళ్ళికొడుక్కి, పెళ్ళి కూతురికి తీస్తాను" అంటూ.

కుక్క బొంయ్‌మని అరిచింది.

ఎవరి మొహాల్లోనూ నెత్తురు చుక్క లేదు. కమల వంగుని బావ జబ్బలకి వ్యాసలైన్ పట్టిస్తోంది.

"రామ్మూర్తిఅఘాయిత్యంచూశావా? ఈ పెద్దావిడ మంచితనం ఏంపనిచేసింది?

పెళ్ళాన్ని కొట్టుకున్నాడు. పిల్లల్ని కొట్టుకున్నాడు. అల్లుడికికూడా బహుమా నాలు ముట్టాయి - ఒళ్ళు పొగరమ్మా - ఒళ్ళు పొగరు! మళ్ళీ పెళ్లిచేసుకుంటే అతనికీ అతని కొత్త పెళ్లానికీ టిఫిన్లూ కాఫీలు అందించడమేనా, పూల జడలు వేయడమేనా, గది కేటాయించి అడే జావులూ బడేజావులూ పడుతూ ఏం బావుకుంది? యీవిడా, యీవిడ మంచి తనం ఎందుకూ పనికిరాదు. పిల్లలకు న్యాయంగా రావలసినవీ, ఇవ్వవలసినవీ కూడా యిప్పించలేకపోయింది. అవతల వాళ్ళ గడుసుతనం స్వార్థాన్ని చూసైనా మనం నేర్చుకోవాలి. తన చేత ఖర్చు పెట్టించేశాడు రామ్మూర్తి.

అల్లుడికి ఒకసూటుముక్క కుట్టించ లేదు. రిస్టువాచీఅన్నా పత్తాలేదు ఇంట్లో పిల్లని యింట్లో పిల్లాడికిచ్చి కలుపు కుంటుంటే ముచ్చటకైనా ఇదిగో యిది పిల్లాడికి. యిది పిల్లకి అని ఓ కట్నం లేదు కానుకలేదు. మధుపర్కాల దగ్గ ర్నుంచి మంగళ సూత్రం వరకు అంతా సీతమ్మగారే కమ్ముకొచ్చింది. అది ఆవిడ పట్టుదల- కావాలనుకుంది. కావా లనుకొన్నట్లు జరిపిస్తోంది. కాని యీ దెబ్బలేవిటి, పందిట్లో అల్లరీ, ఆగం ఏవిటి? అని జల కడిగేసినట్లు కడిగే శారు పెళ్లికొచ్చిన బాపతు ఆడా మగా. రామ్మూర్తి వెళ్ళి పేకాట్లో కూర్చు న్నాడు. పెద్దావిడ పిల్లల్ను తనమీదకు ఎదురు తిప్పుతోందేమోనని అతనికి లోపల అనుమానం.

"దురహంకారపు పిల్లాడమ్మా! అత డ్నేమీ అనకండి" అంటూ మధ్యమధ్యన వెనకేసు కొచ్చినా వాతావరణం బాగు పడలేదు. అప్పగింతల పీటలమీద బ్రతిమాలించుకుని రామ్మూర్తి వచ్చి కూర్చున్నాడు. లక్షింనరుసుని మళ్లీ సర్వాభరణ భూషితురాలిని చేసి తీసు కొచ్చి కూర్చోపెట్టారు.

"వాడు నాకు తండ్రికాదు, నేను వాడికి కూతుర్ని కాను. నన్ను వాడేం అప్పగించక్కర్లేదు. నేను రాను" - అని మొండికేసింది పెళ్లికూతురు కమల.

"నన్ను కొట్టేడు, బావను కొట్టేడు. నేను వాడి మొహం చూడను" అంది పట్టుదలగా.

సీతమ్మగారు చాలా బతిమాలింది వద్దే అక్కా! నువ్వు వెళ్ళకే!" అని శేషుగాడుకూడా మద్దతిచ్చేడు.

---

● కోర్టులో ఏదోకేసు విచా ణ జరుగుతుండగా జడ్జీగారు డాక్టర్ని అతడు ఇచ్చిన మందు ప్రిస్క్రిప్షన్‌ను చదవమన్నారు.

'ఇది కిందటేడాది నేను రాసింది. అప్పటిదస్తూరీ నేను చదవలేను' అన్నాడు డాక్ట

"ఛీ! నువ్వూరుకోరా!" అని కేకేసింది సీతమ్మగారు. కమల శతమొండి అని అందరికీ తెలుసు. రానంటోందని శర్మను తీసుకొచ్చారు.

"ఏమే వస్తావా– ఉప్పుప్పు గోనెవేసి ఎత్తుకు తీసికెళ్ళమంటావా!" అని అడిగాడు పెళ్లికొడుకు.

కమల చురుగ్గాచూసింది – నువ్వెళ్ళు అంది.

"నడుద్దా" అని చెయ్యి పుచ్చుకు లాగాడు.

"అమ్మో" అని అరిచింది.

"అమ్మ లేదుగా నీకు. అమ్మా అని అరవకు. వీపుమీద దెబ్బలతోటి సహా నిన్ను నా కప్పగిస్తాడు మావయ్య. పద. పద" అని వేళాకోళమాడాడు శర్మ.

"వీడికి మాట్లాడం వచ్చే" అని పెద్దవాళ్ళు ఆశ్చర్యపోయారు.

కమలకూర్చుంది. నిజంగా ఎత్తుకు తీసికెళ్తాడేమోనని.

రామ్మూర్తికి సంగతి తెలిసింది. పిల్లలు తను అనుకున్నట్టే నిజంగా తన కెదురు తిరిగారు. లక్ష్మీనరుసుని బరబరా రెక్కపుచ్చుకు గదిలోకి లాక్కెళ్ళాడు. మెళ్లో గొలుసూ – ఒడ్డాణం ముందు తీసి యిచ్చేమన్నాడు. తీసి యిచ్చేసింది. ఆ పట్టుచీర విప్పేమన్నాడు. విప్పేసి మీద పడేసింది. ఏదో పువ్వుల చీర పెట్లోంచి తీసి యిచ్చాడు. కట్టుకుందికాని తిరగేసి కట్టుకుంది. పట్టుచీర మడతపెట్టి పెట్లో పెట్టి తాళంవేసి పదమన్నాడు తలుపు తీసి–

పెట్టె చేత్తో పట్టుకుని బయల్దేర పోయాడు.

"నన్నెందుకు కొట్టావ్ రామ్మూర్తీ యిందాక కుక్కపిల్లతో ఆడుకుంటే –" అంది లక్ష్మీనరుసు.

"ఛీ – నోర్మూయ్!" అన్నాడు కోపంగా

"పెద్దొదిన చాలా మంచిది. నేరాను– నే నిక్కడే ఉంటాను. ఇక్కడ చాలా బావుంది."

"మళ్లీ తగుల్తాయ్ –" అని చెయ్యి పుచ్చుకు వీధిలోకి లాక్కుపోతున్నాడు. పెద్దావిడవచ్చి బ్రతిమాలింది.

"అప్పగింతలు కాకుండా అదేవిట్రా రామ్మూర్తి! అని మగాళ్ళుకూడా చుట్టూ చేరారు.

"నన్ను రాకపోతే మళ్ళీ తంతానంటున్నారండీ" అని ఫిర్యాదు చేసింది లక్ష్మీనరుసు.

"కూతురి పెళ్లికి ఆ ముహూర్తాని కొచ్చి మగపెళ్ళివారిమీద అలిగి ధాంధూములుచేస్తూ రైలుకి వెళ్లిపోబోయిన కన్యాదాతని నిన్నొక్కడ్నే చూస్తున్నామయ్యా –" అన్నారు నిర్మోహమాటంగా.

"అదేవిటే లక్ష్మీనరుసూ చీర తిరగేసి కట్టుకున్నావ్ వెర్రిదానిలా – లోపలికెళ్ళు." అంది సీతమ్మగారు.

లక్ష్మీనరుసు వయ్యారిభామలా లోపలికి నడిచింది. ఆ వయ్యారమంతా బెల్టు దెబ్బలవలన వొచ్చిందే–

లక్ష్మీనరుసు అమాయకపు పిల్లరా – వెర్రిగోల దాన్నేమీ అనకు. పుల్లమ్మను ఎన్నడైనా పల్లెత్తుమాట అని ఎరుగుదువా– అదెక్కడ అది మల్లెపూవు ... మా చెడ్డ అభిమానంగల మనిషి. మాట అనేదికాని పడేదికాదు. నీ కూతురేం తక్కువకాదు. వెళ్ళు – వెళ్లి దాన్ని సముదాయించు. చిందులు త్రొక్కకు." అనిచెప్ప తగ్గవాళ్ళు చెప్పి రెక్క పుచ్చుకు లోపలికి లాక్కొచ్చారు.

రామ్మూర్తి "అమ్మా కమలా–" అని కమలను కావిలించుకుని భోరున ఏడ్చేశాడు. శేషుని ఎత్తుకుని "నిన్ను కొట్టానా నాన్నా" అని బావురుమన్నాడు.

"ఆ బెల్టు పారెయ్ మావయ్యా" అన్నాడు శర్మ మోచేతిని తడుముకుంటూ.

ఏడిస్తే ఆడవాళ్లు అందంగా వుంటారేమోకాని మగాళ్ళు ఏడుస్తుంటే అసహ్యంగా వుంటుంది.

"ఏడవకండి అసహ్యంగా–" అంది లక్ష్మీనరుసు తిరగేసి కట్టుకున్న చీర మార్చి కట్టుకునొచ్చి. రామ్మూర్తి అప్పగింతల పీటలమీద ఏడుస్తూ కూర్చున్నాడు.

"చూడు కమలా. మీనాన్న నామీద చిందేస్తున్నారు." అని వినుక్కుంది లక్ష్మీనరుసు. మొత్తానికి కమలా శర్మా ముచ్చటగా కూర్చున్నారు. బాజాలవాళ్ళు "పోయిరావమ్మ జానకీ" వాయిస్తూంటే.

రాత్రి మరో గొడవ జరిగింది.

లక్ష్మీనరుసు ఆడాళ్లమధ్య కెళ్లి పడుకుందిఎక్కడో–రామ్మూర్తి వెతుక్కుంటూ బయల్దేరాడు. అతనికి పువ్వులచీర గుర్తుంది కాని చాపలమీదా దొడ్లో పందిరిక్రిందా చాలా పువ్వుల చీరలున్నాయి. నమ్మకంగా కాలుతొక్కితే ఒక పువ్వులచీర లేచిందికాని ఆవిడ వంటాయనకు చెల్లెలివరసట. వడ్డనలో సహాయం చేయడానికి వచ్చిందట. గొల్లుమంది. పురోహితుడికికూడా ఏదోవరసే అవుతుందట– గోలయింది. నలుగురూ మూగారు ఏవిటేవిటంటూ – సీతమ్మగారొచ్చి నాలుగు కూకలేసి ఎక్కడివారినక్కడ సర్దేసి లక్ష్మీనరుసునూ రామ్మూర్తినీ కూర్చోపెట్టి తలవాచేలా చివాట్లు పెట్టింది. ఆ మరో పువ్వుల చీరావిడకి పాతిక రూపాయలు బోనస్ యిచ్చి ఒదుల్చుకున్నారు. ఆ తెల్లవార గట్ల మెయిలుకే రామ్మూర్తి బయల్దేరి వెళ్ళి పోయాడు అర్జంటు పనులున్నాయి సెలవు లేదంటూ. లక్ష్మీనరుసుని నాల్రోజు లుంచుకుని పంపిస్తానని సీతమ్మగారు అట్టేపెట్టేసుకుంది.

♦ ♦ ♦

"అదేవిటండీ – ఆ వీపుమీద మచ్చ – అంతలా దెబ్బ ఎలా తగిలిందండీ ?" అని గోముగా అడిగింది రాధ.


శేషగిరి ప్రతిశనివారం తలంటుకుంటాడు. రాధ కుంకుడుకాయ పులుసు పోసి వీపు రుద్దుతోంది.

"నువ్వ తోమినా అమచ్చలా వుండాల్సిందే– ఇలాటి మచ్చలు మా అక్కయ్య వీపుమీదకూడా వుంటాయి." అని నవ్వుతూ అన్నాడు శేషగిరి.

ఇంచుమించు ఆరడుగులఎత్తు విగ్రహం, లొంగని జుట్టు, చిన్నగా రెండు సన్నటి కత్తుల్లా ముచ్చటగొలిపే మీసాలు, ఎన్నిమూర్లయినా చూడాలనిపించే

మొహంమీది చిరునవ్వూ ... శేష చూస్తే అతనిపెళ్ళాం యిటీవల్నే పో దనీ మళ్ళీపెళ్లి ేసుకున్నాడనీ, అ ఇద్దరు ముగ్గురు పిల్లలనీ, రాధ క పెళ్ళామనీ ఎ౦రగా వూహించుకో శేషగిరి ఎప్పుడూ ముస్తాబు చెరక్కు దర్జాగా కథానాయకుడ్లా వుంటు కథానాయకులుపడే కష్టాలన్నీ శే పడ్డాడు. అతని జీవితం ముప్ఫై రెం తయసుకే బాగా కవిలిపోయి మ పడి– మనసులో గాయాలపచ్చి యి ఆరలేదు.

శేషగిరి అందగాడని చూసీ చూడ పెళ్లికి ఒప్పుకుంది రాధ – తండ్రి పట్టు పెంకెతనం కొంతలోకొంత పుణికిపు



కున్నప్పటికి – మేనమావల మంచితనం, సత్సంప్రదాయం, క్షమాగుణం – దయా ఓర్పులాటి లక్షణాలు శేషగిరికి మంచి వ్యక్తిత్వాన్ని ప్రసాదించాయి ఆరని లోతు నీటికొలనులో మిగిలిన ఒంటితామర పూవు శేషగిరి జీవితం.

"ఇంకా నా లోపల ఎన్ని మచ్చలున్నాయో నువ్వేం చూశావ్ రాధా ?" అన్నాడు చెంబుతో ఎత్తి నీళ్ళు తలమీద పోసుకుంటూ–

రాధ తెల్లబోయింది.

ఈ పియ్యూసీ చదివిన లేడిపిల్లకి, ఒక పెళ్ళాన్ని ముందే పోగొట్టుకుని మనశ్శాంతి డబ్బూ రెండూ కరవయాక, పదేళ్ల పచ్చని కాపురాన్ని మనోఫలకం నుంచి తుడిచిపెట్టాలని నిరంతరం క్షోభపడే తనలో లోపలి వ్యక్తికి నేస్తం ఎలా కుదురుతుంది ?

శేషగిరి కొత్తపెళ్ళాన్ని తీసుకుని యాత్రలు సేవించినది అందుకే – ఎన్ని యాత్రలు చేసినా ఎంతపుణ్యం చేసుకున్నా యింటికొచ్చాక అనుభవించాల్సిన జీవితం ఊహకందదు.

జానకి చచ్చిపోకపోతే, యీ రాధ ఎవరో – తనెవరో – అవే పరుపులు అవే దిండ్లు అవే మంచాలు అవే గోడలు – ఇవి చెప్పే కథలన్నీ వింటూ మనసుని కూడగట్టుకోవాలి.

రాధవన్నీ చిన్నచిన్న కోరికలు – స్నేహితుల్తో తిరగాలనుంటుంది. చిన్న చిన్న పార్టీలకు వెళ్ళాలనుంటుంది. శేషగిరితో ఏకాంతంగా కబుర్లు చెప్పుకోవాలనుంటుంది. సరదాగా వుండాలనుంటుంది. శేషగిరికి కొత్త పెళ్ళాన్ని వెంటేసుకుని తిరక్క తప్పలేదు. పిల్లలు బుడత కీచుల్లా వెంటే వుంటారాయె– పిల్లలు అందించే భారం అంది పుచ్చుకునే శక్తి కొత్తగా కాపరాన కొచ్చిన అమ్మాయికి ఎక్కడ్నుంచి వస్తుంది ? విసుక్కునేది. విసుక్కుంటే శేషగిరి చిన్నబుచ్చుకునేవాడు. ఎవరి మొగుడ్నో తను ఎరువు తెచ్చుకున్నట్లు ఫీలయ్యేది రాధ– సంసారం ఆడది ఏర్పరుచుకుంటే వున్న సుఖం, రడీమేడ్ మొగుడ్ని కట్టుకుంటే వుండదు. తన కాపురంమీద లక్ష సి.ఐ.డీల కళ్ళు– కళ్ళు మూసుకు పూరుకుంటే పిల్లలు కట్టుదిట్టం లేక పాడైపోతారు. అదుపు అజ్ఞల్లో పెడితే సవతితల్లి రాచి రంపాన పెడుతోందంటారు. లేడిపిల్లచేత రెండెడ్ల బండీ లాగించేస్తున్నాడు శేషగిరి. రాధ ఏడుపులు అలకలు సాగించటం మొదలెట్టింది. శేషగిరి విసుక్కోవడం తిట్టడం మొదలెట్టాడు. కాని లేత పెళ్ళాం ముందు ముదురు మొగుడు లొంగక తప్పడంలేదు, బ్రతిమాలి బుజ్జగించి దారిలోకి తెచ్చుకోకపోతే ఎట్లా ? కొన్ని లైసెన్సులు జారీ చెశాడు. పిల్లలు పెంకితనం చేస్తే రెండు తగలనిమ్మన్నాడు. ఎక్కడికి పడితే అక్కడకు వస్తానని పేచీలు పెడితే మరి రెండు తగలనిమ్మన్నాడు! చదువుకుంటున్నారో లేదో గట్టిగా కనుక్కుంటూ వుండు రాధా! అని శేషగిరి అన్నాడు. రాధ పిల్లల్ని ఎంత దూరంలో వుంచాలో అంత దూరంలో వుంచింది. అడపాదడపా రెండు తగల్నిచ్చింది. దగ్గర కూర్చుని చదువులు చెప్పింది. భయం వల్ల వాళ్ళు దారికొచ్చారు. బుద్ధిగా చదువుకుంటున్నారు. పిల్లలకు తిండి ఎలా పెట్టాలో యీ విషయం శేషగిరి రాధకు చెప్పలేదు. మొహమాటు పడ్డాడు. పిల్లలు బంతుల్లా వుండటంలేదు. వెధవలకి అజీర్తి పట్టుకుంటే చచ్చే చావు అనుకుంది రాధ. అనుకుని తిళ్ళు తగ్గించేసింది.

పిల్లలు కాస్త గడుసుదేరారు. వాళ్ళ పనులు వాళ్ళు చేసుకోవడం, తండ్రి మీదే ప్రాణాలన్నీ నిలుపుకుని అతనికి కోపం తెప్పించకుండా మసులుకోవడం– పెట్టింది తినడం–యిచ్చింది కట్టుకోవడం. బుద్ధిమంతులయారని అంతా మెచ్చుకున్నారు. అంత చదువు పనికిరాదు. అజీర్తి చేస్తుందని కొందరన్నారు. కుర్ర వెధవలు సిసీంద్రీలులా గున్నారు. రాధ కూడా వాళ్ళను వెంటేసుకుని త్రిప్పుతో వుంటుంది. ఇదివరకు సిగ్గుపడేది. "మొన్నే కదే నీకు పెళ్ళయింది. అప్పుడే పిల్లలా–" అని చచ్చు ప్రశ్నలు వేస్తారని భయం.

"ఏవిటోయ్ – సరదా తీర్లేదా" అని రాధతో బయట తిరుగుతూన్నప్పుడు చనువుగా కొంటెగా అడిగేవాళ్ళకి

ఏకౌటు చెప్పలేక సన్నగా నవ్వే పూరుకునేవాడు శేషగిరి.

"ఓహ్హో–కొత్త పెళ్ళామా–" అని వెట కారంచేసేవాళ్ళు.

రాధ వుడుక్కునేది యిది జీవిత పూలవనం కాదని ఆ పిల్లకు తెలీక.

సవతి తల్లి వేషం చాలా భయంక మైన పోర్షను. శేషగిరికి పెళ్ళాంగా వుం గానే సరికాదు. లోకం యిచ్చిన వేష తల్చుకుని రాధ చాలా బాధపడ యేడ్చేది. యేడిస్తే ఎవరికి జాలి? శేష గిరికి తన తండ్రి రామ్మూర్తి గుర కొచ్చాడు. అమ్మ అస్తమానూ గుర కొచ్చేది. అమ్మ తననూ అక్కని పూవుల్ల పెట్టినట్లు పెంచింది. కాని కుటుం చరిత్ర ఎందుకో ఎక్కడో అవ్యవ యేర్పడి తాము శాపగ్రస్తులయి పోబట కాని – బండి తిరగబడకపోతే, కాల కాటు వెయ్యకపోతే తామూ పచ్చగ బతికివుండేవాళ్లు. ఈ మచ్చలుండే కావు.

శేషగిరి రాధను దగ్గిరికి తీసుకు కళ్లనీళ్లు పెట్టుకున్నాడు.

"ఈమచ్చల గురించి అడక్కు రాధా!

"ఇకెప్పుడూ అడగనులెండి!"

జానకి కూడా వీపుతోమి శనివార తలంటేదికాని అది ఎప్పుడూ మచ్చ వూసు ఎత్తలేదు. ఒకవేళ ఎత్తినా యిం బాధపడకపోను. ఎందుకంటే చిప్పప్పుడ కాఫీ చెంచా కుంపట్లోపెట్టి తనే జాన మోకాలిమీద కాల్చాడు. పాలు కాచి గిన్నెలో పంచదార వేసిన గోకుడ అంతా తనకే కావాలని జానకీ తను పోట్లాడుకున్నారు. ఆ మీగడ ఆ వే తనే తిన్నాడు. జానకి తను వున్న మూన్నాళ్లూ పాలుకాచిన గిన్నెలో మీగడ అట్టేపెట్టి అందులో చక్కెరవేసి తినమని తనముందు పెట్టేది. ఈవే జానకిలేదు – జానకి మోకాలిమీద మచ్చాలేదు. రెండూ కాలిపోయాయి.

"రాధా నీకు మోకాలిమీద మచ్చ వుందా" అనిఅడుగుతూ గోడమీదజానకి ఫోటో కేసి చూశాడు.

రాధ మోకలిమీదకు చీరలాక్కుని చూసి "లేదండీ" అంది.

"అలా తెల్లబోకు..." అని వీపు మీద చరిచాడు.

"అబ్బ" అని చుర్రుమున్న వీపు తడుము కుంది.

పిల్లలు దొడ్లో వేపచెట్టు క్రింద గుంటలు చేసి గోళీలు ఆడుకుంటున్నారు.

"మట్టిలో ఆడుకొని బట్టలు మట్టిచేసు కుంటున్నారు చూడండి" అంది రాధ.

"మనమంతా మట్టిలోనే ఆడుకుం టున్నాం రాధా!" అన్నాడు శేషగిరి.

"కట్టిపెట్టండి మీ వేదాంతం"

"మా నాన్న కుక్కపిల్లతో మట్టిలో ఆడుకున్నందుకు నన్నోమారు బెల్టుతో చావగొట్టాడు తెల్సా!

రాధ ఆశ్చర్యంగా కళ్ళు తిప్పింది.

"మా పిన్నీ నేనూ ఓ బుచ్చి కుక్క పిల్లను తెచ్చి దానికి పసుపూ కుంకుమ రాసి ఆడుకుంటుంటే మా నాన్నొచ్చి మా ఇద్దరికీ చెమడా లెగరకొట్టాడు.

"మీ పిన్నీ మీరూ ఆడుకోవడ మేమి టండీ?"

"మా పిన్ని ఎప్పుడూ మాతో ఆడు కునేది. ఎన్నో పాటలు పాడేది. నవ్విస్తూ కబుర్లు చెప్పేది. మా నాన్నకు మా పిన్నంటే చెడ్డకోపం–"

"ఇప్పుడావిడ ఎక్కడున్నారండీ?"

"నాకు తెలీదే– మా నాన్ని నేను థర్డు ఫాం చదువుతూంటే పోయినట్లు టెలి గ్రాం వచ్చింది ఆవిడకు ఆస్తి వుండాలి. అన్నట్లు నా పెళ్లికి వచ్చింది" అని నాలి క్కరచుకున్నాడు.

"పెళ్ళింటే"–

"నీకు తెలీదులేవే అప్పుడు నువ్వు బచ్చావి. ఏ సీవచింత చెట్టుకిందో తొక్కుడు బిళ్ళ ఆడుతూ వుంటావు"

"బచ్చాను కానులెండి. మీ పెళ్లికి నేనూ వచ్చా"

"వ్వాట్?"

రాధ తలకాయ వంచుకుంది.

"జానకిని చూశావా?" అని అడగ లేక అడిగాడు.

రాధ తల వూపింది.

"ఆ పెళ్ళిలో ఆనాడు చుట్టాల అమ్మా యివి. ఇప్పుడు నాకు కొత్త పెళ్ళానివి."

అప్పుడు నన్ను చూశావా, నేనునీకు గుర్తున్నానా – అని అడగాలనిపించింది.

"అప్పుడు మిమ్మల్ని చూశాను, మీ చిరునవ్వొకటే గుర్తుంది నాకు"

"చాలాథాంక్స్!"

"మళ్ళీ మొన్న మీ రొచ్చినపుడు ఆ చిరునవ్వే చూసి గుర్తుపట్టాను."

"అయితే నా కోసం తపస్సుచేస్తూ కూర్చున్నావన్నమాట

రాధ తలకాయ అడ్డంగాతిప్పి "లేదు" అన్నట్లు మోకాళ్ళమీద తల అనించుకుని నవ్వింది.

శేషగిరి గాఢంగా నిట్టూర్చి –

"నీకు తెలీదు రాధా నువ్వు చిన్న దానివి. నా పెళ్ళాం చచ్చిపోతుందని రాయవెల్లూరులో డాక్టర్లు చెప్పిన రెండేళ్ళు యీ వస్తువు మనది కాదని మనసు చంపుకుని జానకితో కాపురం చేశాను. చిత్రమేవిటంటే ఆ సంగతి జానకికి కూడా తెలుసు. తెలిసినా కంట తడికూడా పెట్టకుండా ఎక్కడికో ప్రయాణం పెట్టుకున్న మనిషిలా మూటా ముల్లె సిద్ధం చేసుకుని దయవుంచండి వస్తానని చెప్పి చెప్పనట్లు మసులుకునేది. మంచం పట్టి లేవలేని స్థితి వచ్చాక కూడా పిలుపు రాలేదేమో, తనిక్కడ వుండి అసౌకర్యం కలిగిస్తున్న చుట్టంలా తెగమొహమాటపడిపోయేది. చేతులుపడి పోయాయి. కాళ్లుపడిపోయాయి. కీలుకీలు విడిపోయి ఎముకలన్నీ కరిగి మాంసపు ముద్దయిపోయినా బాధకుమూలిగేదేమో కానిచావుకి భయపడి ఎరగదు. నిద్రలేక నిలువుగుడ్లేసుకుని భయంకరంగా చూస్తూ అలా కుర్చీలో కూర్చునేది. మొహం మీద, యీగవాలితే, ముక్కుమీద దురదపెడితే గోక్కోలేదు. పవిట జారి పోతే సరిచేసుకుందుకు చేతులు లేవవు. నేనోమాటు జానకికి చీరకడితే జానకి నాకేసి నిశ్చలంగా చూస్తూ అలా ఉండి పోయింది. బొటాబొటా కన్నీరు కారు స్తూంటే తుడిచాను నెమ్మదిగా మాట్లా డింది. చెవిదగ్గర పెట్టుకుని విన్నాను' మీ నాన్నగారు మీ పిన్నికి చీర కట్టుకోడంరాదని దగ్గరుండి కట్టేవారట. చేతులు లేవని నాకు మీరు చీర కడు

తున్నారు. మిమ్మల్నెంత కష్టపెడ తున్నాను అంది. జానకిని ఎత్తుకుని మెత్తని పక్కమీద పడుకోపెట్టి కాళ్ళ కాటి దిక్కున దిండు వేసుకున్న అరికాళ్లు రాస్తూ పడుకునేవాడిని. ఒకగంట రెండ గంటలు నిద్రపడితే యీలోగా చీమల చేరి జానకి మోచేతులు మోకాళ్ళ కొరికి పుళ్లు చేసేవి. రుమాలుతో దులిపి కర్పూరం కొబ్బరినూనె రాస్తూంటే దీనంగా దిగులుగా చూసేది. జానకి మృత్యువుకోసం ఎంతో ఆశగా నిరీక్షించేది. వస్తున్నాను వస్తున్నానని మురిపించి జానకిని తప్పించుకుని రెండేళ్ళు తిరిగింది మృత్యువు. నా ఆత్మ బంధువుని చితిమీద పడుకోపెట్టి, కృష్ణ ఒడ్డున అగ్నికి ఆహుతిచేసిన ఆరోజు ఆ మంటల్ని చూస్తుంటే 'జానకి' ఆ మంటల్లోంచి తిరిగి వస్తే బాగుండ్ననిపించింది. నా కంటె చిన్నది. అల్పాయుష్కురాలైనా, జానకి ఆ జబ్బులో ఎంతో ఎదిగిపోయి నాకు అందని ఆధ్యాత్మిక శిఖరాల్ను చేరుకుంది అని చెప్పి కళ్ళు తుడుచుకున్నాను.

"మరి యీ సంగతి చెప్పండి. మళ్లీ యీ మాయలో ఎలా పడ్డారు ?" అని బొటనవ్రేలితో తన్ను నిర్దేశిస్తు రాధ చిలిపిగా అడిగింది బాసింపట్టు వేసుకు కూర్చుని.

"నాకూ నా పిల్లలకీ అన్నం ఎవరు పెడతారు ?" అని చేత్తో అభినయించి చూపించాడు.

"ఫోండి. మీకు అన్నం వండిపెట్టడం కోసం తెచ్చుకున్నారా?" అంది

"బొమ్మ విరిగిపోతే మరో బొమ్మ తెచ్చి ఆడుకోరా పిల్లలు"

"అయితే ఆడదంటే బొమ్మన్న మాట మీకు ?"

"ఉత్తి బొమ్మకాదే, ప్రాణంకన్నా ఎక్కువైన బొమ్మవే నువ్వు"

"మీ మగాళ్లంతా యిలాటి మాటలు చెప్పడంలో ఆరితేరారు."

"అలా అనకు రాధా! నీలో జానకిని వెతుక్కుంటే నాకు కనిపిస్తుంది. నిన్ను నాకు జానకే చూపించిందనీ నేననుకుంటాను."

"మీకు పెళ్ళాం కావాలి. ఆమాటెందుకు ఒప్పుకోరు? నాలో మీకు జానకి కనిపిస్తుందా-"

"నువ్వు కోపం తెచ్చుకోకు రాధా- జానకి బ్రతికివుంటే నేను నీజోలికి వచ్చేవాడ్నా?"

"ఏమో నాకేం తెలుసు?"

"అలా నవ్వకు రాధా- జానకి ప్రయాణం పెట్టుకున్న మనిషి. ఆమెడ వెళ్ళిపోయి నీకు కాక మరొకరికి తన చోటిచ్చింది. నా సుఖం నా సంతోషం జానకికెందుకు కష్టం కలిగిస్తుంది? జానకి ఏ లోకాల్లో వున్నా నిన్నూ నన్నూ చూసి సంతోషిస్తుంది. నేను చిక్కిశల్యమై కృంగి కృశించిపోతే ఆవిడ సంతోషిస్తుందనుకోను!

రేపు నేను చచ్చిపోయినా మీరిలాగే మాట్లాడతారని నాకు తెలుసు-

శేషగిరి రాధ నోటిని చేత్తో మూస్తూ-

"అంత మాటనకు రాధా! అంత మాటనకు- అని వాపోయాడు.

"ఏం మూడో పెళ్లి-నాలుగో పెళ్ళి చేసుకున్న మగరాయుళ్లు లేరా"

"... ... ... ... ..."

"మీకు కోపం రాకపోతే ఒక విషయం అడుగుతాను."

"కోపం దేనికి రాధా-అడుగు."

"మొగుడు చచ్చిపోతే ఆర్యకాలి ఆడది చనిపోయినవాడి జ్ఞాపకచిహ్నంగా బ్రతకాలి కదా ? అవిడకు సంతోషం అక్కర్లేదు. సుఖం అక్కర్లేదు. మరొక వ్యక్తిలో ఆడది భర్తను వెతుక్కుంటే అది నీతిమంతురాలు కాదు. ఇదేం ఘోరం ?"

"... ... ... ... ..."

"బొమ్మ విరిగిపోతే మరో బొమ్మ తెచ్చి ఆడుకోరా పిల్లలు-"

"నువ్వు ఎవర్ని గురించి యీ మాటలు ఆడుకున్నావో నాకు తెలుసు రాధా, మా కమలక్క బ్రతుకు గురించి."

"రామ! రామ!" లేనిపోని అభాండాలు నా నెత్తిన వేయకండి."

"అభాండాలు కాదు రాధా. నాకంటె పెద్దవాడు. కుటుంబానికి కిరీటంలాటి మనిషి మా బావ శర్మ హఠాత్తుగా గుండె ఆగి చచ్చిపోయాడు. మా అక్క నల్లపూసల పేరు మంటలో కలిసిపోయింది. మా అమ్మ ఆనాడా పెళ్లి జరిపించకపోయినా, మా అక్క బ్రతుకు మరోలా గుండేదేమో! మమ్మల్ని తెచ్చి పెంచకపోయినా యీ పెళ్లిళ్లు యిలా ఇంట్లో ముడిమీద ముడిపెట్టి చేయకపోయినా మా బ్రతుకులు బాగుండిపోయేవేమో! మా బావ ఎందుకు చచ్చిపోవాలి ? మా అక్క ఎందుకు దిక్కులేని దవాలి ? దాని పిల్లలకు యీవేళ కూటికి గుడ్డకి యిబ్బంది ఎందుకు రావాలి ? ఇంతమందిని పెంచి పోషించి పెద్దచేసిన మా అమ్మ కళ్ళముందే ఇన్ని ఘోరా లెందుకు జరగాలి ? ఈ యింట్లో కుటుంబ చరిత్ర యీవత్తూ యిదివరకు జరిగినట్లే మళ్లీ మళ్లీ ఎందుకు జరగాలి? చెప్పు రాధా - నా వీపుమీద మచ్చల గురించి అడిగావు. నా లోలోపలి మచ్చలన్నీ నీకు చూపించి చెప్పాను. మా నాన్న ఒక్క తోలు పటకాతో కొట్టిన దెబ్బలే మా ఒంటిమీద నిలిచి కనిపిస్తున్నాయి. కాల పురుషుడు కొట్టిన దెబ్బలు తట్టుకుని యింకా ఎందుకు నిలబడి మేవూ మనుష్యులం అంటూ బ్రతుకుతున్నామో - నాకు తల్చుకుంటే ఆశ్చర్యం వేస్తుంది. రాధా యీ పిచ్చి కొంపలోకి నువ్వెందుకు వచ్చి చేరావు ?

---

● ఇంటికి వెల్ల వేస్తున్న కూలీల్లో ఒకడు పెద్ద నిచ్చెన ఎక్కి గది పై భాగాన సున్నంరాస్తున్నాడు. ఇంకో కూలీవచ్చి "ఒరేయ్. బాల్చీ, కుంచె గట్టిగా పట్టుకున్నావా ?" అని అడిగాడు.

"ఆ. ఏం ?" అన్నాడు మొదటి కూలీ.

"ఏంలేదు. నిచ్చెన కావాలి నాకు," అన్నాడు రెండోవాడు.

"కారులో షికారుకెళ్ళే పాలబుగ్గల పసిడిదాన"
ను చూసి మీరు అస  యు పొందనక్కర్లేదు!
చిన్నకారు ప్రాజెక్టు రిపోర్టుకు  దలుపట్టినాయని విచారించవద్దు!!

వెంటనే మీరు మా

**SM**

# ఈజి ప్లాన్సు

లో చేరి అదృష్టవంతులయితే
రు. 500/- లకే సరికొత్త హెరాల్డ 4 Door కారు పొందవచ్చును.

ఇంకను మోటారుసైకిళ్లు, స్కూ  ర్లు; ట్రాక్టర్లు; జీపులు వగైరా!
(అన్ని కంపె  లు కూడా!)
అంబాసిడరు మార్కు III కు  డ్వాన్సు బుకింగు చేయబడును.

## మా ప్రత్యేకతలు:

ఏ ఊళ్ళోకైనా వస్తువు రవాణాచే యుట!
ఎక్కడున్నా చందాసొమ్ము చెల్లి చడానికి ఏర్పాటు!!
డ్రాలో గెలవనివారి వారి సొమ్ము  స్టేట్ బ్యాంకి వారి హామీ!!!
అతి తక్కువ లాభముతో నడుపు ట!!!!
ప్రభుత్వోద్యోగులకు; వ్యాపారస లకు ఎడ్వాన్సు డెలివరీ!!!!

వివరాలకు:
మీరు రైల్వేస్టేషను తాలూకా  ను రోడ్డులోనున్న మా ఆఫీసుకు రైనాగాని లేదా 50 పైసలు మనియార్డ  చేసిగాని పొందవచ్చును.

దీపావళిలోగా చేరితే తగు నూ నసంవత్సర కానుకకూడా!

**Hony. Secretary; The MU ES R; Post Box No 16,**
**TADEPALLIGU EM (Andhra)**

నువ్వు సుఖపడదావన్నా సుఖపడలేవు. నువ్వు ఎప్పుడూ చూసే నామొహంలోని చిరునవ్వు వెనకాల దాగిన దారుణ జీవితం నిన్నూ దహించివేస్తుంది. నువ్వు నా కొత్త పెళ్లానివే – నా ముద్దుల మూటవే... నా జేబులో బొమ్మవే-కాని ...కాని.. కాని నేనింక మాట్లాడలేను రాధా! నాకు కళ్లు తిరుగుతున్నాయి. అదుగో జానకి... అదుగో మా నాన్న... అదుగో తోలుపటకా ... అదుగో మా అన్నయ్య కాదు బావ... కాదు. కమలక్క మొగుడు... అరుగో నావాళ్లంతా. అరుగో మా పెద్ద మావయ్యగారు... ఈ ఈ సంసారం నేనీద్వలేను... ఈ ఎలక్ట్రిక్ బిల్లులు... యీ యింటి పన్నులు... యీ బీటలు వారిన గోడలు, నేను మరమ్మత్తు చేయించలేను... యీ అప్పులు నేను తీర్చలేను... మీరంతా పుణ్యాత్ములు... దూ త్రోవ మీరు చూసుకున్నారు... నన్నూ నా కొత్త పెళ్లాన్నీ దీవించరూ... రాధా! రాధా! రాధా... మొక్కమ్మా తలవంచి పెద్దలను దీవించమని మొక్కు.. కన్నీళ్లతో వేడుకొంటున్నాము... మా కాపురాన్ని దీవించండి... మా బ్రతుకులు చల్లగా... మా పిల్లలు పువ్వుల్లా బతకాలని ... మమ్మల్ని ఆశీర్వదించరూ... రాధ నా కొత్త పెళ్లాం... జానకీ... దీవించమ్మా... నువ్వూతొందర ప్రయాణమే పెట్టుకున్నావ్...ఎంతో మొహమాటస్తురాలివి..నీ బావనమ్మా అడుగుతున్నాను...నీ మోకాలి మీద చెంచాతో కాల్చానని కోపమా తల్లీ... నా నోటికి పంచదార కలిపిన మీగడ నువ్వే అందించావ్...అన్నయ్యా...చూడన్నయ్యా...జానకి నాతో మాట్లాడదు.. రాధమీద కోపమా జానకీ నీకు...రాధని దీవించవూ...రాధ నా కొత్త పెళ్లాం... మీరంతా కలిసినప్పుడు మా గురించి మాట్లాడుకోర్లూ...మేమంతా ఇచ్చట క్షేమం.. తర్వాత మీ క్షేమం వ్రాయించవలెను....ఇంతే సంగతులు....ఇట్లు...మీ శే...ష...గి...రి...రా...వు...లు!"

●●●